సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 06 మే 2024 | పేజీలు 9

# నేడు రేపు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశం

## - ఎన్నికల అధికారి అదితి సింగ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎన్నికల విధులలో ఉండి జిల్లాలో ఓటు హక్కు కలిగి మే 1 నాటికి ఫారం 12 నందు దరఖాస్తు చేసుకోలేక పోయిన వారికి నియోజక వర్గ ఫెసిలిటెషన్ సెంటర్ నందు మే 7, 8 రెండు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశం కల్పించారని 167- నియోజకవర్గ ఎన్నికల అధికారి అదితి సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 167- తిరుపతి నియోజకవర్గానికి సంబంధించి ఎస్వి. ఆర్ట్స్ కళాశాల నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న కొందరికి కొన్ని కారణాల చేత తిరస్కరించబడిన వారు కూడా 7, 8 తేదీల్లో సంబంధిత ధ్రువపత్రాలతో ఈ ఓటింగ్ సౌకర్యం వినియోగించుకోవాలని కోరారు.

# బద్ధలవుతున్న పలమనేరు నియోజకవర్గం 'టీడీపీ'



- వేడి పుట్టిస్తున్న పలమనేరు రాజకీయాలు
- ఆయన మంత్రిగా ఉన్నప్పుడు దోచుకొని దాచుకోవడం తప్ప ఆయన నియోజకవర్గ వర్గానికి చేసిందేమీ లేదు
- పరిశ్రమలశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కీయాలో ఏజెన్సీలు కమీషన్ రూపంలో తీసుకున్నాడు
- అరాచకశక్తి వల్లే టీడీపీకి దూరమవుతున్న నేతలు
- ఐదు మండలాల్లో పాగా వేస్తున్న వైకాపా
- టీడీపీకి గుడ్ బై చెప్పి అనేకమంది వైసీపీలో చేరిక
- వందలాది మంది యువతతో బైక్ ర్యాలీ నిర్వహించిన టీడీపీ సీనియర్ నాయకుడు బోస్ వైసీపీలో చేరిక

**అమరావతి, మేజర్‌న్యూస్:** పలమనేరు టీడీపీ కంచుకోట బద్దలవుతున్నాయి.... నేనే రాజు.. నేనే మాజీ మంత్రి అన్నట్టుగా సాగుతున్న రాజకీయాలకు స్వస్తి పలికిన వైసిపి జెండా ఎగిరేసేందుకు చేస్తున్న ఎత్తులు పై ఎత్తులు పలిస్తున్నాయి. ఓ అరాచక నాయకుడు, ప్రతి పక్ష మాజీ మంత్రి ఆగడాలతో విసిగిపోయిన ప్రతిపక్షంలోని కొందరు నాయకులు ఆ పార్టీని వీడి వైసీపీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. టిడిపికి మెజారిటీ తీసుకు వచ్చే ఆ మండలాల్లో ఈసారి వైసిపి జెండా ఎగురనున్నది. పలమనేరు నియోజకవర్గంలో సీనియర్ టిడిపి నాయకుడు సుభాష్ చంద్ర బోస్ 40 సంవత్సరాలు టిడిపికి ఎనలేని సేవలు చేసి సరైన గుర్తింపు ఇవ్వలేదని, మాజీ మంత్రి

మిగతా 2లో

## ఎంపీ గురుమూర్తికి కూటమితో..

# 'ఓటమి' భయం..!



- ఎటువంటి రాజకీయ అనుభవం లేదు... రాజకీయ కుటుంబ నేపథ్యం అసలే లేదు
- కేవలం జగన్ బొమ్మ... దొంగ ఓట్లతో గెలిచిన నేపథ్యం
- వైకాపా నేతలు, అధిష్టాన పెద్దల చుట్టే ప్రదక్షిణాలు
- ప్రోటోకాల్స్‌కే పరిమితం
- కేంద్ర బడ్జెట్లో ఏపీకి కేటాయించిన నిధులతోనే తిరుపతి పార్లమెంట్లో పనులు ... అదనపు ప్రయత్నం శూన్యం
- దళితులకు ఆయన వల్ల ఒరిగింది ఏమీ లేదు... మిగతా కులాలకు చేసింది ఏమి లేదు
- దీంతో తిరుపతి వైయస్సార్ సిపి తిరుపతి ఎంపీ స్థానాన్ని కొత్త వ్యక్తికి ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు
- చివరి క్షణంలో తిరిగి ఆయనకే కేటాయించిన వైనం
- అయితే 2024లో ఆయనకు చుక్కలు చూపించేందుకు సిద్ధమవుతున్న ఓటర్లు ... కూటమి నేతలు, కింది స్థాయి కేడర్... ఆయా నియోజకవర్గాల ప్రజలు
- ఇప్పటికే ఆందోళనలో పడ్డ గురుమూర్తి
- దిక్కుతోచని స్థితిలో ప్రచారాలు ముమ్మరం చేస్తున్న నేపథ్యం

**అమరావతి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలు అధికార పార్టీ వైఎస్ఆర్సిపి తిరుపతి ఎంపీ గురుమూర్తికి కలిసి రావడం లేదని తిరుపతి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఓటర్లు, ప్రజల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. గురుమూర్తి అంటేనే ఎవరికి తెలియని దయనీయ పరిస్థితి. అసలు ఆయన ఏటువంటి రాజకీయ అనుభవం లేదు. అంతేకాకుండా ఎటువంటి రాజకీయ కుటుంబ నేపథ్యం కూడాఅసలే లేదు. కేవలం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మపై ఉమ్మడి చిత్తూరు జిల్లా దొంగ ఓట్లతో గెలిచిన వ్యక్తి ఎంపీ గురుమూర్తి అని అయా నియోజకవర్గ ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణ. అసలు ఆయన కేవలం అధికార పార్టీ వైఎస్ఆర్సిపి ప్రోటోకాల్స్ మాత్రమే పరిమితం అవుతూ అధికార పార్టీ పెద్దల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ ఉండేవారని , కేవలం కేంద్రం ఏపీకి కేటాయించిన నిధులతోనే తిరుపతి పార్లమెంట్ లో అరకొర పనులు చేసి చేతులు దులుపుకున్నారని వినిపిస్తున్నాయి.. అంతే తప్ప మరొకటి లేదు. తిరుపతి పార్లమెంట్ అభి వృద్ధికి ఆయన చేసిన ప్రయత్నం

మిగతా 2

# ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం జగన్

- మా జగన్ కోసం మా పల్లెలు సిద్ధం కార్యక్రమం విజయవంతం
- గూడూరు నియోజక వర్గ వైకాపా అభ్యర్థి మేరీగ మురళీధర్

**కోట, మేజర్‌న్యూస్:** నవరత్నాల పథకాలను అర్హులకు అందించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ముఖ్యమంత్రి జగనన్న ఒక్కరేనని గూడూరు నియోజక వర్గ వైయస్సార్సీపి అభ్యర్థి మేరీగ మురళీధర్ అన్నారు. ఆదివారం కోట మండలం ఊనుకుంటపాలెంలో "మా జగన్ కోసం మా పల్లెలు సిద్ధం" కార్యక్రమాన్ని

మిగతా 2లో





పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

# సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

## - జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పిఓలు ఏపీఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు, అంగన్వాడీలు ఈనెల 5న పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కునేందుకు అవకాశం కల్పించగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న ఎన్నికల విధులు నిర్వర్తించనున్న ఉద్యోగులు చిత్తూరు జిల్లాలో 7 నియోజకవర్గ కేంద్రాలలో ఫెసిలిటేషన్ సెంటర్‌ల ఏర్పాటు చిత్తూరు జిల్లాలోపనిచేస్తూ ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగస్తులు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు

మిగతా 2లో

# తిరుపతిలో వైకాపా పతనానికి నాంది

- కార్పొరేటర్లతో సహా కీలక నేతలు టీడీపీలో చేరిక
- అబ్బా కొడుకుల ఆగడాలు అంతం నేటితో ఆరంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తిరుపతిలో రోజురోజుకి మారుతున్న రాజకీయ సమీకరణాలు... అధికార పార్టీకి చుక్కలు చూపిస్తున్న కూటమి నేతలు.. ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో వైసిపి.. ఇది ఎక్కడో కాదండోయ్ తిరుపతిలో నుండి బాబు... ఇది నిజం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీని వాసులు ఏ రోజైతే ప్రచారం ప్రారంభించారో ఆ రోజు నుంచి వైసీపీ నుంచి కూటమిలోకి వలసలు ప్రారంభమయ్యాయి.

మిగతా 2లో



# పలమనేరు నియోజకవర్గం 'టీడీపీ'

(మొదటి పేజీ తరువాయి...)

అమర్నాథ్‌రెడ్డి సుభాష్ చంద్రబోస్‌పై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో కొన్ని రోజులుగా మౌనంగా ఉండి పోయారు. టిడిపిలో పొమ్మనకుండా పొగ పెడుతూ మాజీ మంత్రి అలజడి సృష్టిస్తూ గందరగోళ పరిస్థితులకు తెరలేపారు. దీంతో పలమనేరు మండలంలోని టిడిపి ముఖ్య నేతలంతా ఆ పార్టీకి దూరం అవుతూ వచ్చారు. ఈ క్రమంలోని టిడిపికి 40 సంవత్సరాలు సేవ్ చేసి అధిష్టానం సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో పలమనేరు నియోజకవర్గం మాజీ మంత్రి దురస ప్రవర్తనతో సుభాష్ చంద్రబోస్ టిడిపికి గుడ్ బై చెప్పి వైసీపీలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరితోపాటు మరి కొంతమంది పార్టీని విడి వైసీపీలో చేరారు. టిడిపికి మెజారిటీ వచ్చే మండలాల్లో వైసీపీ జెండా ఎగురవేస్తుంది. గతంలో టిడిపి కంచుకోటగా ఉన్న పలమనేరు నియోజకవర్గం 2019లో పలమనేరు నియోజకవర్గం లో వైసీపీ బద్దల కొట్టి 2024లో కూడా వైసిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. వెంకటేగౌడ భారీ మెజారిటీతో గెలుపొందుతున్నారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

**– వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా అడుగులు వేద్దాం..**
**: సుభాష్ చంద్రబోస్**

పలమనేరు నియోజకవర్గంలో టిడిపి కోటలో బద్దలు కొట్టడం ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఎన్. వెంకటే గౌడను అత్యధిక మెజారిటీ తీసుకువస్తాం ఇందుకు పార్టీలోని నాయకులు పాత కొత్త అన్న తారతమ్యం లేకుండా జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని బోస్ వర్గం భావిస్తూ ఉంది. అదే సందర్భంలో ఎన్. వెంకటేష్ గౌడ్‌ను గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు.

**వేడి పుట్టిస్తున్న పలమనేరు పేట...**

పలమనేరు నియోజకవర్గ రాజకీయాలు రసవత్తంగా మారాయి. టిడిపిలోని కొంతమంది నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి వైసీపీలో చేరుతున్నారు. గతంలో వైసీపీలో పార్టీలో ఉండి వారు అప్పట్లో ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు. ప్రస్తుతం టిడిపిని వీడి వైసీపీలో చేరుతున్నారు. నియోజకవర్గంలో రంగుల రాజకీయాలు చోటు చేసుకుంటుంది. ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉంటారో.. ఎవరు ఎవరి పక్షంలో నిలబడతారో... నాయకులు చేరుతున్న హోటల్లో ఎవరి పక్షంగా నిలబడతారు వంటి పరిణామాలతో పలమనేరు పేట రాజకీయాలు వేడెక్కుతున్నాయి. హోరాహోరీగా సాగిపోయే ఎన్నికల యుద్ధంలో ఎవరిని విజయం వరిస్తుంది అన్న ఆసక్తికర రాజకీయాలు ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**: ఎంపీపీ లతా బాలాజీ**



కార్వేటి నగర్, మేజర్ న్యూస్: అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. కార్వేటినగరం మండలంలోని పలు పంచాయతీల్లో, వైసీపీ సీనియర్ నాయకులు ఎంపీపీ లతా బాలాజీ, విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి అవ్వ, తాత, అన్న, తమ్ముడు అంటూ ఆప్యాయంగా పలకరించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అభ్యర్థి కృపా లక్ష్మికి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మన ప్రభుత్వం లో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని మళ్ళీ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగనన్న ముఖ్య మంత్రి కావాలని అన్నారు. ప్రతి గ్రామాల్లోను ప్రజలు, మహిళలు హారతులు ఇచ్చి వారికి ఘనస్వాగతం పలికారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమా అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సదాశివేశ్వరస్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ సుద్ధ గుంట సమీపంలో వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్‌రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యురాలు అమృత ఆదివారం రేణిగుంటలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా అమృత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే క్రిస్టియన్ల అందరికి అభివృద్ధి కోసం సముచ్చ స్థానం కలుగుతుందని చంద్రబాబు ప్రభుత్వం హయంలో గతంలో కూడా క్రిస్టియన్లకు మంచి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ఇదే అని అమృత తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి, రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ పలువురు రెడ్డి టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఓటమి' భయం..!

(మొదటి పేజీ తరువాయి...)

శూన్యం అని చెప్పక తప్పదు. అంతేకాకుండా దళిత కుటుంబానికి చెందిన ఎంపీ డాక్టర్ గురుమూర్తి అసలు దళితుల అభివృద్ధిని గురించి ఏనాడు ఆలోచించలేదు. వారిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు ఆయన చేసిన ప్రయత్నం ఏమీ లేదని చెప్పవచ్చు. అసలు మిగతా కులాలైన ఎస్టి బిసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసింది ఏమీ లేదు. దీంతో ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థిగా కొత్త వ్యక్తికి ఇచ్చేందుకు పావులు కలిపారు. అయితే చివరి సమయంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టాన పెద్దల కొంతమంది సహాయ సహకారాలతో తిరిగి డాక్టర్ ఎంపీ గురుమూర్తికి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున తిరుపతి ఎంపీ అభ్యర్థిగా సీటు కేటాయించారు. అసలు వాస్తవంగా ఎంపీ గురుమూర్తి ఓ మారుమూల ప్రాంతంలో డాక్టర్ వృత్తిని నమ్ముకుని బ్రతికే సామాన్య వ్యక్తి . అలాంటి వ్యక్తిని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదరించి అభిమానించి తిరుపతి పార్లమెంట్ సీటు ఇచ్చారు. అంతే తప్ప ఆయనకు ఎక్కడా ఎటువంటి రాజకీయ అనుభవం కానీ, మంది మార్బలం గాని లేదు. కనీసం ఆయన చెబితే ఓట్లు వేసే ఓటర్లు కూడా చేతివ్రేళ్ళపై లెక్కించవచ్చు. అలాంటి రాజకీయ అనుభవం లేని డాక్టర్ ఎంపీ గురుమూర్తికి 202 4 సార్వత్రికి ఎన్నికలు కాస్త కష్టాన్ని తెచ్చిపెట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా ఈసారి ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి మూడు పార్టీలకు కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమితో పాటు ఆయా పార్టీలోని క్రింది కేడర్ నుంచి ఆయనకు కూటమి, ఓటర్ల భయం పుట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో దొంగ ఓట్లు వేసే పరిస్థితి కూడా లేదు. దీంతో ఆయన రాజకీయ భవిష్యత్తు తారుమారు అయ్యే పరిస్థితి గోచరిస్తున్నట్లు తిరుపతి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఓటర్లు ప్రజల నుంచి వినిపిస్తోంది. దీంతో ఎంపీ గురుమూర్తి దిక్కుతోచని స్థితిలో తిరుపతి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ముమ్మర ప్రచారాలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా 2024 సార్వత్రిక ఎన్నికలు ఎంపీ గురుమూర్తికి కలిసి రావని తిరుపతి జిల్లా ఓటర్లు కూటమి నేతలు ఆయా నియోజకవర్గాల ప్రజల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలు ఎంపీ డాక్టర్ గురుమూర్తికి కలిసి వస్తాయా...? లేకుంటే రావా...? అనేది కొద్ది రోజుల్లో తేలనుంది.

# ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపినందుకు మే 13వ తేదీన ప్రజలందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళీధర్ ను పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు. రానున్న రోజుల్లో యువతకు పెద్దపీట వేసి నిరుద్యోగ సమస్య లేకుండా స్థానికంగా పరిశ్రమలలో 75% ఉద్యోగాలు స్థానికులకే వచ్చే విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చట్టం చేశారన్నారు. వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు సిఇసి సభ్యులు పడవలూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలందరూ ఆలోచించి ఫ్యాను గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి జగన్మోహన్ రెడ్డిని మరొక్క సారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎం ఆర్ సి రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, సిద్దవరం సింగల్ విండో అధ్యక్షుడు పాదర్తి రాధాకృష్ణారెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు దేవారెడ్డి నాగూర్ రెడ్డి, నేదురు మల్లి హరిచంద్ర రెడ్డి ,ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పిటిసి దాసరి కోటయ్య, మొబిన్ భాష, సురేష్, వైసీపీ నాయకులు ఎస్ వి ఎస్ రెడ్డి, సుధా రెడ్డి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి...)

చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద షెడ్ లు, త్రాగునీరు వసతిని, అవసరమైన వసతులు ఏర్పాటు చేసిన జిల్లా యంత్రాంగం. ఆర్ఓలు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉంటూ ఓటింగ్ ప్రకియ నుపరిశీలిస్తున్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా సచివాలయం లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత వాతావరణంలో సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగు తున్నదని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్ పేర్కొన్నారు.

# తిరుపతిలో వైకాపా పతనానికి నాంది

(మొదటి పేజీ తరువాయి...)

ఈ వలసలు ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు నాంది పలకనుంది. ప్రజలందరూ కూడా విసుకు చెంది. కూటమి వైపే మొగ్గు చపుతున్నారు. అ యితే తిరుపతి వైసీపీ పార్టీలో భూముల కరుణాకర్ రెడ్డి అభినయరెడ్డిలు చేసిన దుర్మార్గాలు.... ఇబ్బందులను దిగమింగుకొని.. తట్టుకోలేక... వైసీపీలోని ముఖ్య నాయకులు కూటమి బాట పట్టారు. అధికార పార్టీ వైసీపీకి చెందిన మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 31, 32 డివిజన్ కార్పొరేట ర్లు కల్పనా యాదవ్, సికే రేవతి ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్పొరేటర్లు రాకతో వైసీపీకి చెందిన కీలక నేతలు ముగ్గురు పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి సుగుణమ్మ సమీక్షంలో పార్టీలో చేరిన నాయకులకు జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో అబ్బా కొడుకుల ఆగడాలు అంతానికి ఇవి నాందిన్నారు గతంలో టిడిపిలో ఉన్న వారిని బెదిరించి ప్రలోభాలు పెట్టి వైసిపిలోకి మార్చుకున్నారు. నేడు వారి రాక్షస పాలన నుంచి విముక్తి కోసం నాయకులు తమ సొంత గూటికి చేరుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో అబ్బ కొడుకు తప్ప వైసిపి మొత్తం అంతా కాళి కావటం ఖాయం ధీమా వ్యక్తం చేశా రు. దొంగ ఓట్లు వేయటానికి 30 వేల మంది వచ్చారన్నారు. పోలింగ్ రోజు దొంగ ఓట్లు వేస్తే దొంగ ఓటర్లను పట్టుకుని ఎన్నికల కమిషన్‌కు అప్పజెప్పి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సుగుణమ్మ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కోసం బారులు తీరి ఉన్న ఉద్యోగులను చూస్తుంటే ఈ రాష్ట్రానికి



పట్టిన క్యాన్సర్ జగన్, తిరుపతికి చెందిన భూమన అబ్బ కుమారుల అంతం తప్పదని హెచ్చరించారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ తిరుపతిలో అభివృద్ధి అంటే టీడీపీ చేసింది. స్వీమ్స్, తెలుగుగంగ, మహిళ యూనివర్సిటీ ఇలా ఎన్నో వేలాది మందికి ఉప యుక్త కార్యక్రమాలు చేశామని చెప్పారు. అధికార వైసిపి పార్టీలో అభి వృద్ధి అంటే అబ్బా కొడుకులతో మాత్రమేనని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచించి అరాచక పాలనకు నాంది పలికి ప్రజాస్వామ్య విలువలతో కూడిన కూటమ పార్టీల నేతలు గెలుపుతో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులుగోరు మురళి కృష్ణ రెడ్డి, మబ్బు దేవ నారాయణ రెడ్డి, సీకే.రవి యాదవ్ కృష్ణ, మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు పోలకల మల్లి కార్జున్, కురపాటు సురేష్, పార్టీలో చేరిన నాయకులు పాల్గొన్నారు.



తిరుపతిలో నీట్ ఎగ్జామ్స్ ఈరోజు జరిగింది చిన్మయ విద్యాలయ పరీక్షల దృశ్యాలు

## వేటగాళ్ల బారి నుండి మూగజీవాలను రక్షించండి



**రామచంద్రాపురం మేజర్‌న్యూస్:** అటవీ ప్రాంతంలో జీవిస్తున్న వాన్ని ప్రాణులను కొంతమంది వేటగాళ్లు వేటాడి చంపుతున్నారు. అటవీ శాఖ అధికారులకు తెలిసిన మామూళ్లు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఆదివారం రామచంద్రపురం మండలం అనుప్పల్లి పంచాయతీ ఉప్పులి వంక గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఉదయం 11 గంటలకు చంద్రగిరి మండలం అరిగిలవారిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు వన్యప్రాణులను వేట కుక్కలతో వేటాడి వన్యప్రాణులను వేటాడి మాంసాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కుక్కల దాడుల్లో గాయప చనిపోయిన దుప్పి మాంసాన్ని విచ్చలవిడిగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికులు అటవీశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన పట్టించుకోకపోగా వారి వద్ద నుంచి మామూలు తీసుకొని వెళ్లిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని వేటగాళ్లపై ప్రత్యేక నిగా ఉంచాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## కూటమికే బలిజల మద్దతు



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రాబోయే ఎన్నికల్లో బలిజలంతా జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు బలిజ సంఘం నాయకులు చదలవాడ హరిబాబు వెల్లడించారు. గూడూరు తిలక్ నగర్ లో ఉన్న ప్రైవేటు ఫంక్షన్ హాల్లో బలిజ కులస్తులు సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు చదలవాడ హరిబాబు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో 15% బలిజ ఓటర్లు ఉన్నారని పవన్ కళ్యాణ్‌కు మద్దతు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులు పాశిం సునీల్ కుమార్, వరప్రసాద్ నీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ముని గిరీష్ ,మదన మేటిరమణయ్య , శివకుమార్ , పెటేటి చంద్రనిల్, రమేష్ ,మోహన్ , ఇంద్రనీల్ ,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మండల గౌరవ అధ్యక్షులు మహాసముద్రం నరసింహారెడ్డి మృతి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి సోదరులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగర రెడ్డి తండ్రి మహాసముద్రం నరసింహారెడ్డి (87) ఆదివారం ఉదయం మృతి చెందారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మెరుగైన చికిత్స కోసం తమిళనాడులోని వేలూరు సిఎంసి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. బుధవారం పెనుమూరు మండలంలోని స్వగ్రామం పులికల్లులో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అన్న నరసింహారెడ్డి ప్రోత్సాహంతోనే జ్ఞానేంద్ర రెడ్డి సర్పంచ్ గా, సమితి అధ్యక్షులుగా, చిత్తూరు ఎంపీగా, రాష్ట్ర ప్రభుత్వ ఎన్ఆర్ఐ సలహాదారులుగా ఎదిగారు. మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ ప్రతిష్ట కోసం ఎనలేని సేవలు అందించారని ఆయన లేని పార్టీకి తీరని లోటు ఏర్పడిందని పలువురు మండల వైకాపా నాయకులు అన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు ప్రచారం

### - మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల పార్థసారథి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీకాళహస్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల పార్థసారథి మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డు భాస్కరపేట నందు పర్యటిస్తూ, నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గ జరగాలంటే టిడిపి పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. యువతకు 20 లక్షలు ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15వేల రూపాయలు ప్రతి రైతుకు ఏటా 20,వేలు ఆర్థిక సాయం , ప్రతినెలా అవ్వ,తాతలకు 4000 రూపాయలు పింఛను పథకాలు ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళలకు 1500 రూపాయలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈ సూపర్ సిక్స్ పథకాల వివరాలను తెలియజేస్తూ లిమే 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో మీ పవిత్రమైన, అమూల్యమైన, ఓటును సైకిల్ గుర్తుకు ముద్రించి అత్యధిక మెజారిటీతో నారా చంద్రబాబు నాయుడు ని , శ్రీ బొజ్జల సుదీర్ రెడ్డిని గెలిపించాలని ప్రార్థించారు. అందుకు పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2 వ వార్డు ఇంచార్జ్ చల్లా గోవిందయ్య. మాదన గోపి, జగదీష్ ,చల్లా వెంకటేశ్వర్లు, పేనేటి వెంకటేశ్వర్లు చల్లారామాంజనేయులు, బండారు సాయిబాబా, చల్లా బాలాజి, మహిళలు రాజేశ్వరి ,మాధవి ,రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అత్యున్నత స్థాయి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలి

### - బి.సీ.ఎన్ చైర్మన్ బి.సి నాగరాజ్




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో 2023 -24 విద్య సంవత్సరానికి సంబంధించి ప్లేసెమెంట్స్ డే ను మే 4 న కళాశాల ఆవరణములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.సి.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ .బి .సి .నాగరాజ్ ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ఇంజినీరింగ్ కళాశాల ప్లేసెమెంట్ల విషయములో 100% పురోగతి సాధించిందన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు అత్యున్నత స్థాయి ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలని దిశానిర్దేశం చేసారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాల అత్యుత్తమ ఎమ్.ఎన్. సి లలో ఆకర్షణీయమయిన ప్యాకేజీలను అందుకునేలా విద్యార్థుల ను తీర్చిదిద్దుతూ, టాప్ రిక్రూటర్స్ లను ఆకర్షిస్తూ విద్యారంగానికి పరిపూర్ణతను అందిస్తూ బోధనలో మైలురాయిని సాధించిందన్నారు. 2023 -24 విద్యాసంవత్సరానికి గాను ఐ టి, కోర్ ,ఎడుటేక్ మొదలగు రంగాలలలో కలుపుకొని సుమారు 50 పైచిలుకు ఎమ్ఎన్ సి కంపెనీస్ 366 ఆన్ క్యాంపస్ ప్లేసెమెంట్స్ ను అందించామన్నారు.కళాశాల వైస్ చైర్మన్ డా .ఎన్ .సునీల్ రాజ్ , అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకున్న విద్యార్థులందరిని అభినందించారు.ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ రోజు మీ జీవితంలోని తదుపరి అధ్యాయానికి ముఖ్యమైన రోజు. మీరు న్యాయం, నిజాయితీ తో సమాజానికి సేవచేయాలని, కార్యాలయంలో క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. మిమ్మలను చూసి ఈ కళాశాల, మీ అధ్యాపకులు మరియు మీ తల్లిదండ్రులు గర్వపడుతున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్. సుధాకరబాబు, వైస్ - ప్రిన్సిపాల్ ఎస్. భాస్కరన్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డా జయకుమార్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏపీ ఆర్ సెట్ పరీక్షలు

### - 86 శాతం హాజరు, ఈ నెల 15 వ తేదీకి ఫలితాలు, జూన్ లో అడ్మిషన్లు

### కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాద రాజు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఈనెల 2 తేదీ నుంచి యూనివర్సిటీల్లో పిహెచ్ డీ లో ప్రవేశానికి చేపట్టిన ఏపీ ఆర్ సెట్ 2023 -24 పరీక్షలు ఆదివారంతో ప్రశాంతంగా ముగిశాయి. హైదరాబాదుతో పాటు రాష్ట్రంలోని 17 కేంద్రాల్లో ఈ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. 10050 మంది దరఖాస్తు చేశారు. 8651 మంది పరీక్షలకు హాజరు అయ్యారు. 86.5 శాతం మంది విద్యార్థులు హాజరు అయినట్టు చెప్పారు. ఏపీ రీసెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహణకు కృషి చేసిన అధికారులు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీ రీసెట్ 2023 -24 కన్వీనర్ ప్రొఫెసర్ బి దేవ ప్రసాద రాజు ఏపీ ఆర్ సెట్ ఫలితా లు ఈనెల 15 వ తేదీ విడుదల చేస్తామని ఆయన తెలిపారు. జూన్‌లో అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామని వెల్లడిం చారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సిబ్బంది వారస్ ప్యాకెట్లను అందించినట్టు ప్రొఫెసర్ దేవ ప్రసాద్ రాజు వివరించారు.



## సి.ఎం ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తించిన అభిమానులు

**కుప్పం, మేజర్ న్యూస్:** సి.ఎం ఎన్టీఆర్ నినాదాలతో ఆదివారం అభిమానులు హోరెత్తించారు.కుప్పం మండల పరిధిలోని గుడ్లునాయనపల్లి పంచాయతీ, ఊరినాయన పల్లి గ్రామంలో నందమూరి తారక రామారావు అభిమానులు పెద్ద ఎత్తున ముందస్తు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ నెల 20 వ తేది ఎన్టీఆర్ పుట్టిన రోజు ఉన్న నేపథ్యంలో 15 రోజులు ముందుగా ఆదివారం ఎన్టీఆర్ అభిమానులు 300 అడుగులతో వేసిన సాల్ట్ ఆర్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అలాగే ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ 10 కేజీల భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం అన్నదాన కార్యక్రమం సైతం నిరవహించారు.అది కాస్త లోకల్ మాధ్యమాల్లో వైరల్ గా మారి నట్టింట హల్ చల్ చేస్తుంది.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ మా ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 41వ పుట్టినరోజు వేడుకలను 15 రోజులు ముందుగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొంతమంది రాజకీయ



నాయకులు స్థానికంగా బ్యానర్లలో నందమూరి జూనియర్ ఎన్టీఆర్ ఫోటోలు, స్వర్గీయ నందమూరి హరికృష్ణ ఫోటోలు వేయకూడదు అంటూ రాజకీయ వివక్ష చూపుతూన్నారని..! బ్యానర్లో ఫోటోలు వేయకుండా తీపించినంత మాత్రాన నందమూరి వంశం మీద మా గుండెల్లో ఉన్న అభిమానాన్ని ఎవరూ చెడపలేరన్నారు. అన్న ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తామన్నారు.ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు.రాబోవు ఎలక్షన్ లో అందరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి నారా చంద్రబాబునాయుడు కు ఓటు వేసి లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కృషీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నందమూరి తారక్ ఫ్యాన్స్ అససియేషన్ అధ్యక్షులు శివ రాయల్, సంపత్ నాయడు,గిరీష్, చంద్ర, మణికంత, ఈశ్వర్, పూరీ ఆర్ట్స్, సతీష్, అరుణ్,

## సునీల్ సమక్షంలో టీడీపీలో చేరిక



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలోని తీర ప్రాంత గ్రామాలు అయిన పూడి రాయదొరువు, నిడిగుర్తి గ్రామ పంచాయతీ గ్రామాలలోని 200 కుటుంబాలు ఆదివారం వైసీపీ నుండి గూడూరు టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ సమక్షంలో పార్టీలో కండువా కప్పికొని చేరారు. వాకాడు మండలం నిడిగుర్తి గ్రామంలోని కె.విజయరత్నం నివాసంలో ఏర్పాటు చేసిన సభలో సునీల్ కుమార్ మాట్లాడుతూ విజయరత్నంతో పాటు ఆయన అనుచరులు కూడా టీడీపీలో చేరడం అభినందనీయమన్నారు, అదేవిధంగా పూడిరాయిదొరువు పంచాయితీ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి నివాసంలో రాజగోపాల్ రెడ్డి అనుసరులు వందలాది వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సాధారణంగా ఆహ్వానిస్తున్నానని, వారికి అండగా టిడిపి ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ నెల 13న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు, కమలం గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పరిశీలి కలు ఈశ్వరవాక శివ కోటారెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, బీజేపీ గూడూరు నియోజకవర్గం ఇంచార్జి పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ప్రమీల, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, చిరంజీవమా, సునీత, కవిత, తీపలపూడి రమణయ్య, బుజగేంద్ర రావు, సంపత్ కుమార్, మల్లాపు ధనుంజయ, చరణ్ రెడ్డి, కోట శ్రీనివాసులు, అన్నమేటి చంద్రయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టైలర్స్ కుటుంబాల అభివృద్ధికి తోడ్పాటు

**- బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి టైలర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేటు కల్యాణ మండపంలో టైలర్స్ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టైలర్స్ అందరూ కూడా మా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాను గత 18 ఏళ్లుగా మాఆత్మీయ సోదరుడు అంజూరు తారక శ్రీనివాస్ టైగర్స్ అసోసియేషన్‌కి గౌరవ అధ్యక్షుడిగా ఉంటున్నారు. అదేవిధంగా టైలర్స్‌కు సంబంధించి ఏ సమస్య అయినా నాదృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. టైలర్స్ అసోసియేషన్‌లో ఏ సమస్య వచ్చినా ఆ యొక్క సమస్యను పరిష్కరించే విధంగా ప్రయాణం చేస్తున్నామని తెలిపారు. ఆ కారణంగా ఎంతోమంది ఆత్మీయులు ముఖ్యంగా మహిళలు టైలర్ ఇంత మంది రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రేపు కూడా భవిష్యత్తులో టైలర్స్ కి అండగా ఉంటామని వాళ్ల కుటుంబాల్లో ఒక కుటుంబ సభ్యుడిగా ఉంటారని తెలిపారు. మీ పిల్లల్లో ఎవరికైనా విద్య, ఉద్యోగ, క్రీడల్లో అవకాశం కోసం ఏవైనా కూడా దేనికైనా కూడా నా యొక్క సహాయ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా టైలర్స్ కాలనీ ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతానన్నారు. కాలనీలో డ్రైనేజ్ సిస్టం, సిమెంట్ రోడ్లు, స్ట్రీట్ లైట్స్ కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక కమ్యూనిటీ హాల్‌ని ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ టైలర్‌గా మాకుటుంబం నుంచే మా నాన్న టైలర్‌గా కావడం, మా అన్న టైలర్‌గా కావడం మా కుటుంబంలోనే టైలర్స్ ఉండటం వల్లనా టైలర్స్‌తో కుటుంబం బంధం గత 18 ఏళ్లగా నడుస్తుందని తెలియజేశారు. అదేవిధంగా టైలర్స్ కష్టాల్లో సుఖంలో కూడా వారి వెంట నిలుస్తున్నం కాబట్టి ఈరోజు ఇంతమంది టైలర్లు ఆత్మీయ సమావేశం రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అదే విధంగా శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి టైలర్స్‌కు అండగా ఉంటున్నారు కనుక వారిని ఈ రోజు ఆదరించాల్సిన సమయం వచ్చింది కాబట్టి ఈ ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ కూడా ఆశిస్తుంది. మనకు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండే వాళ్లని ఆదరించాలి కనుక బియ్యపు మధుసూదన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా, శ్రీకాళహస్తి టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, లింగయ్య, రాము, మల్లికార్జున, మరియు అసోసియేషన్ పెద్దలు అశోక్, కోటి, చెంగయ్య, కృష్ణ, బాబు, బాలసుబ్రమణ్యం, రమణ, నాగభూషణం, రాజా, సెల్వ, పవిత్ర, రేవతి, భార్గవిలు పాల్గొన్నారు.



## 28 మద్యం స్వాధీనం.. నిందితుడి అరెస్టు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కొల్లగుంట చెక్‌పోస్ట్ వద్ద వాహ నాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడు రాష్ట్రం పల్లిపట్టు నుంచి ఎల్ ఆర్ పేట పంచాయతీ కనికాపురం గ్రామానికి మోటార్ సైకిల్‌లో 28 క్వార్టర్ బాటిళ్లు తమిళనాడు మద్యం బాటిల్లు తరలిస్తుండగా కార్వేటినగరం ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది వారిని పట్టుకుని అరెస్టు చేసి సదరు 28 తమిళనాడు క్వార్టర్ బాటలను సీజ్ చేయడమైనది. అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.



## గాంధీ పురంలో సైకిల్ ఎక్కిన వైసీపీ నేతలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ పడుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఒకరు వెంట మరొకరు ఆ పార్టీని వీడి సైకిల్ ఎక్కుతున్నారు. ఆదివారం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో గాంధీపురం పంచాయతీ, శ్రీనగర్ కాలనీకి చెందిన పద్మావతి, లారెన్స్, సుమతి, మోహిత, ప్రియ, జ్యోతి, అనురాధ, జాను, సాయి, సంపూర్ణమ్మ, ముని లక్ష్మమ్మ, భావన, నీలా, సుగుణ, జయంతి, జస్వంత్‌లు పులివర్తి నాని తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబ పాలనతో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. కానుకలు, తాయిలాలు మాత్రమే మిగిలాయని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, గ్రామాల్లో మౌళిక సదుపాయాల కూడా కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పులివర్తి నానితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని భావించి టీడీపీలో చేరినట్లు తెలిపారు.



## దుష్ట పాలనకు అంతం పలకాలి

**తెలుగుదేశం నేతలు యస్సీవి నాయుడు, బొజ్జల సుధీర్ రెడ్డి**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** టీడీపీ-జనసేన-బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యస్సివి నాయుడు. తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిలు పాల్గొన్నారు. రాంబట్ల పల్లి, గొట్టిపూడి, కాసరం, గుండేలి గుంట, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు గెలుపే లక్ష్యంగా ప్రతి ఓటరు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. దుష్టుడు, దుర్మార్గుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన వల్ల నేడు రాష్ట్రం అప్పుల పాలయ్యిందని తెలిపారు. విషన్ ఉన్న నాయకులు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి యస్సివి నాయుడు తెలిపారు. అడుగడుగునా పూలమాలలు, శాలువాలతో ప్రజలు ఆహ్వానం పలికారు. తప్పకుండా ఉమ్మడి కూటమికి ఓటేసి టిడిపి-జనసేన-బిజెపి కూటమిని గెలిపిస్తామని ఆ ప్రాంత ప్రజలు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ, బిజెపి పార్టీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ పథకాలతో దూసుకెళ్తున్న టీడీపీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలం ఆనగల్లు, పచ్చనపల్లి గ్రామపంచాయతీ నందు మాజీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్, ఎన్నికల మ్యానిఫెస్టో గూర్చి వివరించారు. ఆదివారం చిత్తూరు రూరల్ మండలంలోని ఆనగల్లు, పచ్చనపల్లి టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారంలో భాగంగా పథకాల గూర్చి ప్రజలకు వివరిస్తూ సంవత్సరంలో ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఉచితంగా ఇసుక ఇస్తారని. అదేవిధంగా ప్రభుత్వం వచ్చిన వెంటనే సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు, రంజాన్ తొపా ఉచితంగా ఇస్తారని, ఇల్లు లేని వారికి పట్టాలు ఇచ్చి ఉచితంగా గృహ నిర్మాణం చేయడం జరుగుతుందని మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తారని తెలిపారు. ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు వడ్డీ లేని రుణం ఇస్తారని చెప్పారు. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి తెలిపారు. ఈ కార్యక్రమంలో. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ చంద్రప్రకాష్. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జై చంద్రనాయుడు. చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, చిత్తూరు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజేష్. మురళి. వరద రాజులు నాయుడు. కిషోర్. ఆన గాళ్ళు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి. పచ్చనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజా, దినకర్, కరుణాకర్, పెద్దబ్బ నాయుడు, రవి, గణేష్, సీన, చల్ల, బాలకృష్ణ, కలింగాన్న, హాదేవా, రాజా, అశోక్, చిన్నబ్బ, కుప్పయ్య, మోహన్, కార్తీక్ అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఆదరించండి

**- డిప్యూటీ సీఎం నారాయణస్వామి**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించానని, అభివృద్ధిని చూసి ప్రజలు తన కుమార్తె కృపాలక్ష్మిని ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కోరారు. ఆదివారం మండలంలోని తిరుమలయ్య పల్లి సచివాలయం పరిధిలోని గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలుపరిచిన సంక్షేమ పథకాలను తిరిగి ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం మనకు ఎంతో అవసరమని ఆయన అన్నారు. ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నది ముఖ్య మంత్రి ఉద్దేశం అని, ఆ దిశగా జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనదే నన్నారు. గంగాధర నెల్లూరులో తన కుమార్తె వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నదని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తన కుమార్తెను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎంకు అడుగడుగునా నీరాజనాలతో ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం పిల్లనగ్రోవి ఊది ఓటర్లను ఉత్తేజపరిచారు. మహిళలు నారాయణస్వామికి దిష్టి తీసి తిలకాలు దిద్దారు. కార్యక్రమంలో జడ్పిటిసి చలం పాలెం సుకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ధనంజయ రెడ్డి, వైస్ ఎంపీపీ జిగిని విజయ మునికృష్ణారెడ్డి, గృహ సారథుల మండల కన్వీనర్ బట్టే సుబ్రహ్మణ్యం, మాంబేడు మాజీ ఎంపిటిసి బండి రోసి రెడ్డి, సచివాలయం గృహసారదుల కన్వీనర్లు వెంకటేష్, జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# 300 మంది భవన నిర్మాణ కార్మికులు టీడీపీలో చేరిక

**- తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఇండియా కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో సుబ్రహ్మణ్యం మేస్త్రి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు మేస్త్రీలు, కార్పెంటర్లు, ఎలక్ట్రికల్ వర్కర్స్, పెయింటర్స్, ప్లంబర్స్, 300మంది శ్రీకాళహస్తి పట్టణం పరిసర ప్రాంతాల వారు నారా చంద్రబాబు నాయుడు సూపర్ 6 సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోనికి చేరామన్నారు. భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ ఈ వైయస్సార్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి దరిద్రాన్ని అనుభవిస్తూ 2019 నుండి ఇప్పటివరకు ఇసుక కొరత, ధరల పెంపు, సబ్సిడీ రుణాల ఎత్తివేత, ఆధారణ పథకాల ఎత్తివేత, నిత్యవసర వస్తువుల ధర పెరుగుదల సమస్యలను అనుభవిస్తున్నాము అని తెలిపారు. ధరలను నియంత్రించాలన్న, ఆధరణ పథకం పునఃప్రారంభించాలన్న, సబ్సిడీ రుణలను ఇవ్వాలన్న , ఇసుక సులభంగా కార్మికులకు అందుబాటులో ఉండాలన్నా, మద్యం ధర నియంత్రించాలన్నా, రౌడీజం, భూమాఫియా, మద్యం మాఫియా, గ్రావెల్ మాఫియా,ఇసుక మాఫియా అరికట్టాలంటే ఈ రాష్ట్రంలో తిరిగి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసి శ్రీకాళహస్తి నియోజికవర్గంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని శాసనసభ్యులుగా వెలగపూడి వరప్రసాద్ తిరుపతి పార్లమెంట్ సభ్యులుగా గెలిపించాలని భావన నిర్మాణకార్మికులు పిలుపునిచ్చారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గతంలో తెలుగుదేశం పార్టీ ఏవైతే హామీలు ఇచ్చి నిరవేర్చినదో అదేవిధముగా సబ్సిడీ రుణాలు, ఆధారణ, 50 సంవత్సరాలకు పెన్షన్, మహిళలకు జిల్లో ఉచిత బస్ ప్రయాణం, సంవత్సరానికి ఉచ్చిత 3 సిలిండర్లు,18 సంవత్సరాలు పైబడిన మహిళలకు నెలకు 1,500 పెన్షన్, చదువుతున్న విద్యార్థులకు సంవత్సరనికి .15,000, నిరుద్యోగ భృతి 3,000, వికలాంగులకు నెలకు 6,000, బీసీ లకు రక్షణ చట్టం, మొదలైన పథకాలను గూర్చి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గుమ్మిడిపూడి దశరథాచారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యం.ప్రసాద్ నాయుడు అడ్వకేట్ వి.జయచంద్ర నాయుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంజాకుల మురళి, ఆటో మురళి, రాజేంద్ర, విజయ, సునీత, రామూర్తి, సంపత్, మునికృష్ణమాచారి, ప్రసాద్,రవి ఆచారి, సుబ్బు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ వలసలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీకి చుక్కలు చూపిస్తూ ఆ పార్టీలో నాయకులు తెలుగు దేశం పార్టీ బాట పట్టారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణ ఆధ్వర్యంలో మిట్టూరుకు చెందిన 50 మంది వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, టిడిపి రాష్ట్ర నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, మునిశేఖర్ రాయల్, 1వ వార్డు అధ్యక్షులు వెంకటేష్, దొరై రాజు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

**- మహిళలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి**
**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని డిమాండ్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు లేక ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నిరసన తెలిపారు. ఆదివారం మహిళా యూనివర్సిటీలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరిగింది. ఉదయం నుంచి ఉద్యోగస్తులు పోలింగ్ కోసం బారులు తీరారు. కేవలం ఒక్క హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో అనుమానాలు ఉన్న ఓటర్లు గందరగోళానికి గురయ్యారు. తాగునీరు, కుర్చీలు లేకపోవడం, షామియానాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎండ తీవ్రతకు ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహిళలకు ప్రత్యేక క్యు లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వెంటనే స్పందించిన ఆర్వో తాగునీరు, కుర్చీలు, షామియానాలు ఏర్పాటు చేశారు. మరో రెండు రోజులు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్వో కు విజ్ఞప్తి చేశారు. ఒక్కో ఓటరుకు 20 నిమిషాలకు పైగా సమయం పడుతుందని మరో రెండు రోజులు పోలింగ్ ను పొడిగిస్తే ఉద్యోగులకు ఉపసమనం దొరుకుతుందని ఆర్వో కు పులివర్తి నాని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, నాయకులు బడి సుధా యాదవ్, వెంకటేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ అభ్యర్థులు గెలుపునకు కృషి చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని ఎన్డీఏ తిరుపతి పార్లమెంట్ సభ్యుడు వరప్రసాద్. బిజెపి నేత కోలా ఆనంద్‌లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నారా లోకేష్ వారికి రానున్న ఎన్నికల్లో ఎంపి వర ప్రసాద్. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు.





# వైసీపీ ఇంటింటి ప్రచారం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామంలో ఆదివారం వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు నేదురు మల్లి ఉదయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైకా అభ్యర్థి మేరీగా మురళీధర్ గెలుపు కోసం ఇంట ింటి ప్రచారం నిర్వహి ంచారు. ఉదయ శేఖర్ రెడ్డి, రామలింగా రెడ్డిలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆదివారం మండల కేంద్రమైన వాకాడు లోని ముస్లిం కాలనీ, బజారు వీధి, బీసీ కాలనీ ఏరియాలలో ఇంటింటి ప్రచార నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వైకాపా కన్వీనర్ ఉదయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందారన్నారు, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైకాపా అభ్యర్థి మురళీధర్ కు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శివరామరారెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి,నెల్లూరు పెంచల రెడ్డి, కోడూరు వెంకటరమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, ముస్లిం నాయకులు వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

**టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ముని రామయ్య ఇంటింటా విస్తృత ప్రచారం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బిజెపి తెలుగుదేశం బలపరుస్తున్న ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించాలని టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ముని రామయ్య ఓటర్లను కోరారు. శనివారం 17 వార్డులో పరిధిలోని 158,159,160, బూత్ పరిధిలో యల్లప రెడ్డి క్వార్టర్స్, రైల్వే రోడ్‌లో కూటమి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచి ఎమ్మెల్యే అభ్యర్థి గాజు గ్లాసు నెంబర్ 3 పై, ఎంపీ అభ్యర్థి కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటుంబ నాయకులు ముని, జయ, చిన్నబ్బా, నాగభూషణ, మల్లీశ్వరి, సంపత్ నీలిమ, సింధుజ, బాలాజీ, మహేంద్ర, దేశమ్మ, కవిత సునీత, ప్రేమలత, మాధవి, గంగ దేవి పాల్గొన్నారు.



# ఆరణి గెలుపునకు మేమంతా సైనికులుగా పనిచేస్తాం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గెలుపుకు మేమంతా కృషి చేస్తామని చెర్లపల్లి ఉప సర్పంచ్ చంద్ర తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం ఆరణి శ్రీనివాసులు స్వగృహంలో ఆరని శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసులను శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఆరని గెలుపుకు తిరుపతి నియోజకవర్గ పరిధిలోని తన బంధు వర్గాన్ని మిత్రులను శ్రేయోభిలాషులను కలిసి కాదు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునియ్యనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రుద్రయ్య రవి చిరంజీవి లోకేష్ చైతన్య యశ్వంత్ రిషి భూపతి శేఖర్ నరేష్ గుణ జగదీష్ నవీన్ పాల్గొన్నారు.





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం 34వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహర్ ఆచారి విస్తృత ప్రచారం చేపట్టారు. ఆదివారం సుందరయ్య నగర్ 118వ,బూత్ పరిధిలో ఓటు వేసే నమూన బ్యాలెట్ యూనిట్‌ను ఓటర్లుకు చూపించి గాజుగ్లాసు గుర్తుపై బటన్ నొక్కి ఆరణి శ్రీనువాసులును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 118వ, బూత్ కన్వీనర్ ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించండి

**- మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి**



ప్రచారం నిర్వహిస్తున్న పవిత్ర రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శ్రీకాళహస్తి టోన్,15వ వార్డ్ లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు ప్రతి గడపకు వెళ్లి జగనన్న చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ప్రచారం నిర్వహించారు. శ్రీపవిత్ర రెడ్డికి 15వ వార్డ్ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి టౌన్ లో 30 సంవత్సరాలు లేని అభివృద్ధిని మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసి చూపించారు.పట్టణ నాలుగు వీధుల్లో భూగర్భ విద్యుత్, హిందూ స్మశాన వాటిక కూడా ఏర్పాటు చేసారు, అదేవిధంగా స్వర్ణ ముఖి నది సుందరీకరనాకు నాంది పలికారు త్వరలోనే వాటిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేనమామ సాంగ్యం ద్వారా ఎంతో మందికి బీరువా మంచం అందచేశారు, కరోనా వంటి కష్ట సమయంలో రంజాన్ వచ్చినప్పుడు ప్రతి కుటుంబానికి చికెన్, నిత్యావసరాల సరుకులు అందజేసరని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు అనగానే అన్ని పార్టీలు ఏకమై ప్రజల వద్దకు వచ్చి మీకు ఎ సమస్య ఉన్న పరిష్కారిస్తమని కపట ప్రేమ చూపిస్తున్నారు, ఈ నాలుగు సంవత్సరాలు అదే నాయకులు ఏమైపోయారు మీరు అందరూ ఒక్కసారి ఆలోచించవలసిందుగా కోరుచున్నాను అని అన్నారు. గెలిచినప్పటి నుంచి మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి నిరంతరం ప్రజాసేవలోనే ఉంటూ కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకి సేవ చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అశ్లాం, చాన్ బాషా, చంద్రశేఖర్ బాబు, షర్మిల టాగోర్,సాగిర బీ, ఫిరోజ్ బాషా,శివయ్య,ఫరీద్,మునేర్,మురళి యాదవ్, పంతులు,చంద్ర,శివ యాదవ్, దీపిక, జయశ్రీ, ప్రమీల, మస్తాని, శంకర్, ఫజల్, చంద్ర పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి

**- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకై నిరంతరం శ్రమించాలని ఎమ్మెల్సీ, రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం సూచించారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యుల పిల్లలకు ఆదివారం ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం విచ్చేసి 24 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేసి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని ఆయన పంచుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రెస్ క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ మీరు ఎంచుకున్న రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరుకునేందుకు అనునిత్యం శ్రమించాలన్నారు. గడిచిన రెండేళ్లుగా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు నగదు ప్రతిభ పురస్కారాలను అందజేసి అభినందించారు. నగదు ప్రోత్సాహాన్ని అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంను ప్రెస్‌క్లబ్ కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్స్ సంజీవ సునీల్, మహేష్, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు నగరంలోని పీవీకేఎన్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పరిశీలించారు. ఆదివారం ఉదయం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంను పరిశీలించిన ఆయన ఉద్యోగులకు అధికారులు ఏర్పాటు చేసిన సౌఖ ర్యాలపై ఆరా తీశారు.



పోలింగ్ కేంద్రంలో ఉద్యోగులకు అవసరమైన ప్రాంతాల్లో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగులు ఎక్కువ సమయం నిరీక్షించకుండా వీలై నంత త్వరగా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని పోలింగ్ కేంద్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులు సంయమనం పాటించి తమ ఓటు హక్కు ఉపయోగిం చుకోవాలని, జనరంజక పాలనను అంది ంచే కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దళిత ద్రోహి మందకృష్ణ మాదిగ




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దళిత ద్రోహి మంద కృష్ణ మాదిగ దళితులను తాకట్టు పెడుతున్నారని ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు వరద రాజులు, అశోక్ రాజ్, రమేష్, జయ శేఖర్, నవీన్, చిన్న రాయుడు, ధనుంజయలు అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణకు చెందిన మందకృష్ణ మాదిగ ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించడానికి తీవ్రంగా ఖండించారు. మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి రెండుగా విభజించిన తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటిం చడం ఏమిటని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులకు హెూంమంత్రి, డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.

# క్యాన్సర్ పై అవగాహన



క్యాన్సర్‌పై అవగాహన చేపట్టిన ఇంజనీరింగ్ విద్యార్థులు

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంటలో శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఇంజనీ రింగ్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని పలు వీధు ల్లో ఇంటింటికి క్యాన్సర్ పై అవగాహన మరియు ఆధునిక వైద్య విధానం పై కార్యక్రమం నిర్వహిస్తూ కార్యక్రమం చేపట్టారు.

# బొజ్జల సుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి

**- బొజ్జల రిషితా రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 19వ వార్డు నందు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్ధించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి పట్టణం, 19వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నదానానికి విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నిత్యం జరుగుతున్న నిత్య అన్నదానం పథకంనకు శ్రీకాళహస్తి పట్టణ బంగారమ్మ కాలనీ వాస్తవ్యులు ఒరుగు దయా సాగర్ రెడ్డి, మధుమతిరెడ్డి. డాక్టర్ సూరితేజ రెడ్డి. డాక్టర్ మౌనిక రెడ్డి పేరు మీద శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు జరుగుతున్న నిత్య అన్న దానం పథకానికి రూ. 1,11001లు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈఓ సతీష్ మల్లి పి. ఆర్. ఓ నాగభూషణం నాయక్, రవి ఏ. పీ. ఆర్ఓ గోపాల్ పార్థసారథి పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ తరగతులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సనాతన ధర్మ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణలో భాగంగా వేసవి శిక్షణ తరగతులను నిర్వహించేందుకు శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ తరగతులు నేటి నుంచి మే27 వరకు ప్రతరోజు ఉదయం 8గంటల నుండి 10-30గంటల వరకు సాయంత్రం 5.30 నుండి 7.30 వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 16 సంవత్సరాలు లోపు వారికి వివిధ దేవత సంబంధమైన ధ్యాన శ్లోకములు, విష్ణు సహస్రనామ స్తోత్రము ,లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రములు ఆపైన వారికి లలితా సహస్రనామ స్తోత్రము, వివిధ దేవతా స్తోత్రములు, వ్రతములు, నవవిధభక్తి మార్గముల పట్ల అవగాహన, సనాతన ధర్మం పట్ల అవగాహన వేదములకు సంబంధించి స్వశాఖాపరమైన సంధ్యావందనమును ఉపనయన వంటి విషయాలను అందరికీ నేర్పించాలని దృఢ సంకల్పంతో ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సభ్యులు చేసుకోవాలని కోరారు. వేసవి శిక్షణ తరగతులలో కోర్సులకు సంబంధించి పూర్తి సమాచారం కావాల్సిన వారు ఈ క్రింది 9550071629, 9000850325 ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు.

# టీడీపీకి మిట్టూరు ప్రజల బ్రహ్మారథం

**- పసుపుమయమైన 29, 38 డివిజన్ల**

**- 35 మంది మహిళలు టీడీపీలో చేరిక**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో బాగంగా నగర పాలక సంస్థ లో గల 29, 38 డివిజన్ల పరిధిలోని మిట్టూరు నందు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావుకి మద్దతుగా ప్రచారం చేపట్టిన తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సీకే. బాబు, తనయుడు సీకే. సాయి క్రిష్ణా రెడ్డిలతో పాటు గురజాల జగన్మోహన్ ఇంటింట ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మిట్టూరుకి విచ్చేసిన గురజాల జగన్మోహన్, సీకే బాబు, సాయిక్రిష్ణా రెడ్డిలకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ప్రతి ఇంటి నుండి మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం మిట్టూరులో తెదేపా బూత్ కార్యాలయాన్ని సీకే. బాబు, సీకే. సాయిక్రిష్ణా రెడ్డిలు ప్రారంబించారు. అనంతరం 35 కుటుంబాల మహిళలు మాజీ ఎమ్మెల్యే సీకే. బాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు వనిత శ్రీనివాసన్, చెరుకూరి వసంత్ కుమార్, సుధాకర్ రెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్, తేజ, వెంకటేష్, చిట్టి, సెంథిల్, సురేష్, ప్రదీప్, నాగరాజు, దుర్గా, విజయ్, సతీష్, కిరణ్, నవీన్, దుర్గా, అత్తు, ఫత్తు, వినాయక భారీ ఎత్తున మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



## కూటమిలో వలసులే విజయానికి తొలి మెట్టు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** జగన్ ప్రభుత్వంలో ప్రజలు విసుగు చెంది భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ప్రభుత్వం నుండి కూటమి లోకి భారీగా వలసలు వస్తున్నారని ఇదే కూటమి విజయానికి తొలిమెట్టని 45 డివిజన్ అధ్యక్షులు లోకనాథ్ యాదవ్ తెలిపారు. శనివారం 45 వార్డుకు సంబంధించిన పోస్టల్ కాలనీ, అయ్యప్ప కాలనీ, భూపాల్ నగర్, శివ జ్యోతి నగర్ పలు ప్రాంతాలలో ఇంటింటా తిరిగి ఎన్‌డిఏ కూటమి ని గెలిపించాలని కరపత్రాలు పంచుతూ, ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మధుసూదన్ యాదవ్, జగన్నాథం, రవి, కిరణ్, తులసి, సూరిబాబు, బాలరాజు, సుజాత, ఐసమ్మ, నాయుడమ్మ, లోకేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అప్పులబాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పుదిపట్ల గ్రామపంచాయతీ మిట్టూరు కు చెందిన ఎల్లప్ప(40) బార్బర్ షాపు నిర్వహిస్తున్నాడు.తన అవసరాల కోసం అప్పులు చేశాడు. అప్పులు కట్టక పోవడంతో అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడిలు పెరగడంతో గ్రామం సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బోయకొండ క్యూలైన్లో భక్తుడి మృతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం శీఘ్రదర్శన క్యూలైన్లో పుంగనూరు మండలం ఏటవాకిలి గ్రామానికి చెంది న మల్లికార్జున రెడ్డి(46) ఆదివారం ఇతర వ్యక్తులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చారు. రూ.50ల క్యూలైన్లో అస్వస్థకు గురైనాడు.ఆయన వెంటఉన్నవారు వెంటనే కొండకింద గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అనంతరం 108 వాహన ంలో మల్లికార్జున రెడ్డిని మదనపల్లి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు ధృవీకరించినారని,అంతే గాని క్యూలైన్లో మృతి చందలేదని,క్యూలైన్లో మృతి చెందినట్లు వస్తున్న పుకార్లను నమ్మవద్దని బోయకొండ దేవస్థానం కార్య నిర్వాహణాదికారి చంద్రమౌళి తెలిపారు. అలాగే అమ్మవారి దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు క్యూలైన్లో ఫ్యాన్లు, మంచినీరు మొదలైన సౌకర్యాలు కల్పించామని ఆయన తెల్పారు.



## టీడీపీలోకి పోటెత్తుతున్న వలసలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు పోటెత్తుతున్నాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు పంచాయి తీల నుంచి వైసీపీ నేతలు భారీ స్థాయిలో టీడీపీ తీర్థం పుచ్చు కోగా.. తాజాగా ఓటేరు పంచా యతీకి చెందిన వైసీపీ నేతలు రమేష్, మోహన్, అజయ్, మనీ, గుర్రప్ప, సాయి, లోకేష్, బాల, అజయ్ చంద్రగిరి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రౌడీయిజం, గంజాయి, కబ్జాలు, దాడులు ఆక్రమణలు తప్ప వైసీపీ పాలనలో మంచికి చోటు లేదని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. చంద్రగిరిలో ప్రశాం త వాతావరణం కావాలన్నా... అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా తెలుగుదేశం పార్టీతో సాధ్య మని చెప్పారు. ఓటమి చెందినా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న పులివర్తి నానితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.



## రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలంటే బాబు రావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అబద్దాలతో మోసం చేసి అధికారంలోకి వచ్చి అక్రమాల కు దౌర్జన్యాలకు పాల్పడుతు ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్న రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలంటే బాబు రావాలని తిరుపతి టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా ఆదివారం 32వ డివిజన్ పరిధిలో యాదవ వీధి, నిమ్మకాయల వీధి, తీర్థకట్ట వీధి ప్రాంతంలో ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ప్రజలు హారతులు పట్టి గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించా రు. రానున్న ఎన్నికలలో వరుస నెంబర్ 3 గాజు గ్లాసు గుర్తుపై ఆరణి శ్రీనివాసులకు, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కు కమలం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ రావు యాదవ్, ఆనంద్, యాదవ్, లోకేష్, ఎస్‌కేడి నగర్ విజయ్, జగదీశ్, శంకర, నిమ్మ కాయల వీధి సాయి, గిరి, మోహన్, సూర్య నారాయణ రెడ్డి, రేవతి, కళ, కుమారి పాల్గొన్నారు.



## జగనన్న పాలనతోనే పేదల అభ్యున్నతి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** జగనన్న పాలన తోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో సాధ్యమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పెనుమూరు మండలం లోని ఉగ్రాణం పల్లె గ్రామంలో సర్పంచ్ మురళి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ దేవత అయిన మారి ముత్తమ్మ దేవాలయం లో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పేదరిక నిర్మూలనకు, పేదలకు సంక్షేమ పథకాలు ఉండాలంటే ప్రజల ఆశీస్సుల తోపాటు ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మన జగనన్నను తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరికి కృషి చేయాలి అన్నారు. విద్యా వైద్యం తదితర సంక్షేమ పథకాలు ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాల అందించే దిశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాటుపడుతూ ఉందని ఆయన అన్నారు. పంచాయతీలోని గడపగడపకు వెళ్లిన వైకాపా నాయకులకు మహిళలు ఎంతగానో ఆదరి ంచే కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరించండి మన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కృపా లక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఖండా మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహాసముద్ర హేమలత సురేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, ఉగ్రాణం పల్లి వైకాపా నాయకులు రమణారెడ్డి, చిట్టెమ్మ, లతా, చెల్లమ్మ, శ్రీరాములు రెడ్డి, గోవర్ధన్ నాయుడు, రాధాకృష్ణన్ రెడ్డి, గ్రామ పిన్న పెద్ద ప్రతాప్ సారథ రెడ్డి, శేఖర్ రెడ్డి, షణ్ముగం, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నుండి టీడీపీలోకి భారీ వలసలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిరూరల్ మండలంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ పడుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఒకరు వెంట మరొకరు ఆ పార్టీని వీడి సైకిల్ ఎక్కుతున్నారు. ఆదివారం రోజు చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తనపల్లి పంచాయతీకి చెందిన జె రామప్రసాద్ రెడ్డి ఎక్స్ ఎంపిటిసి, సుజన్ కుమార్ రెడ్డి, యూత్ లీడర్, తేజ రెడ్డి, కొంత్రమంగళం పంచాయతీ నుండి యన్ సూర్యనారాయణ రెడ్డి, సిబి.రాజశేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మల్లం జగదీశ్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైఎస్ఆర్సిపి పాలనతో నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడిందని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. కానుకలు, తాయిలాలు మాత్రమే మిగిలాయని ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు, గ్రామాల్లో మౌళిక సదుపాయాల కూడా కరువయ్యా రని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని భావించి టీడీపీలో చేరినట్లు తెలిపారు.



## టేకుమంద పంచాయతీలో గడపగడప వైకాపా



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండల.పరిధిలోనీ టేకుమంద గ్రామ పరిధిలోని బంగారు పాలెం మండల వైయస్ఆర్సీపీ నాయకుల ఆధ్వర్యంలో గడపగడప కార్యక్ర మం నిర్వహించారు. గడపగడపకు వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఎంతో ఆనందకరంగా ఉందని గ్రామస్తులు మహిళలు తెలిపారు. అలాగే నవరత్నాల కార్యక్రమం మాకెంతో ఉపయోగప డిందని గ్రామస్తులు తెలియజేశారు. మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని మహిళలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాంచంద్రారెడ్డి, రాష్ట్ర పాలయకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్, జడ్పిటిసి సోమశేఖర్, ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీ శిరీస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నారే సోముశేఖర్. సింగల్ విండో అధ్యక్షులు.దత్తాత్రేయ రెడ్డి, కురప కార్పొరేషన్ చైర్మన్ అమర సర్పంచ్ రత్నం. సర్పంచ్ సుబ్రహ్మణ్యం. సచివాల య కన్వీనర్‌లు, సోషల్ మీడియా రెడ్డప్ప ప్రకాష్ ఆనంత్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, శరత్ రెడ్డి,పాలక్షి రెడ్డి, అరుణామల్ రెడ్డి, బిసినాయకులు దొరస్వామి సుబ్రహ్మణ్యం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, యువత ఉపాధ్యక్షులు, మహేంద్ర, మనోహర్ చంద్రశేఖర్ రెడ్డి, మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర, టీచర్ ఫెడరేషన్ పొన్నరి దామోదర్. స్టూడెంట్ విభాగా నాయకుడు శైలేష్ బంగారుపాళ్యం ఉపసర్పంచ్ కామరాజు, రఘు, రాగిమానుపెంట గోవిందస్వామి, ఎం.వి.గిరి ఉపసర్పంచ్ కుమారస్వామి, మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర, రఘుపతి రాజు, ముబారక్, కిరణ్, జగదీష్ పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థికే వడ్డెర్ల మద్దతు

**- ఆత్మీయ సమావేశంలో వడ్డెర్ల సంఘం నేతలు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి లోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వడ్డెరల ఆత్మీయ సమావేశం టీడీపీ వడ్డెర సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ కోనంగి శ్రీరాములు ఆధ్వర్యంలో తిరుపతి నియోజ కవర్గంలోని వివధ కాలనీలోని వడ్డెరలు స్వచ్ఛందంగా ఈసారి మా సంపూర్ణ మద్దత్తు కూటమి అభ్యర్థి ఆంణిని శ్రీని వాసులుకే అని తెలియజేసారు. గతంలో మా ఓట్లుతో గెలిచి న వైసీపీ ప్రభుత్వం వడ్డెరల ప్రధాన జీవనో పాదిని దెబ్బ తీసింది, నిర్మాణ రంగ కార్మికు లు అయిన వడ్డెరలు ఇసుకను ఈ ప్రభుత్వం అత్యంత అధిక రేట్లు పెంచి డిమాండ్ సృష్టించి వాళ్ళు దోచుకొని తింటూ నిర్మాణ రంగాన్ని దెబ్బ తీసింది అనీ వాళ్ళ మాట వినని వడ్డెరలపై దాడులు చేస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తూ చివరికి కోడి కత్తి డ్రామా లాగా గులక రాయి డ్రామా ఆడి మా వడ్డెర జాతిని తీవ్రంగా అవమానించిన ఈ ముఖ్య మంత్రి మాకొద్దు అంటూ రాష్ట్రము ఆర్థికంగా చాలా దెబ్బ తిందని కష్ట కాలం లో ఉన్న రాష్ట్రానికి.. స్వాతంత్ర సమర యోధులు వడ్డె ఓబన్న వారసులుగా ఒక మంచి ప్రభుత్వం ఏర్పాటు కు స్వచ్ఛమైన పరిపాలనకు మా న్యాయ మైన సమస్యల పరిష్కారంకు సహకరించగల కూటమి అభ్యర్థిల గెలుపుకు మా మద్దత్తు ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నం అనీ తెలియజేసారు. ముఖ్య అధితిగా విచ్చేసిన తిరుపతి కూటమి అభ్యర్థి శ్రీనివాసులుని ఘనంగా సత్కరిం చారు. ఈ సమావేశ ంలో జయకుమార్, బత్తల బాలాజీ జె.జయ రాం, డి.కుమార్, వి.తిరుమల, రమణ, రెడ్డప్ప, కె.నరేష్, వడ్డెర లు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్‌కు మరో రెండు రోజులు గడువు పొడిగింపు

- సమయం: ఉ.9.30 గం.ల నుండి సా.6 గం.ల వరకు
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్‌కు మరో రెండు రోజులు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోనట్లయితే వారికి మే,6, 7, 8న మరో అవకాశం కల్పించబడిందని, నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తప్పనిసరిగా ఓటు హక్కు ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులకోసం ఆయా నియోజక వర్గాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబడిందని, అదేవిధంగా ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ చేసుకున్న వారికి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. 5వ తేదీన ఓటు హక్కును వినియోగించు కోలేని వారు, జాబితాలో పేర్లు లేవని లేదా ఇతర కారణాలవల్ల ఓటు హక్కు వినియోగించు కొనట్లయితే వారు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించు కునేలా మే 6 వ తేదీన అవకాశం ఇవ్వబడిందని తెలిపారు . ఓటర్ల జాబితాలో పేరు ఉండి ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించు కోవాలనన్నారు. తప్పనిసరిగా ఎన్నికలకు సంబంధించిన డ్యూటీ ఆర్డర్, ఓటర్ జాబితాలో వారి పేరు ఉన్నట్టుగా లిస్టు, ఆధార్ కార్డు తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలనన్నారు.



## తిరుపతిలో మితిమీరుతున్న

# వైసీపీ అరాచకం

- వార్డు అధ్యక్షుడు కిషోర్ ఇంటిపై దాడులకు తెగబడ్డ వైసిపి రౌడీ మూకలు
- దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతిలో వైసిపి అల్లరి మూకలు అరాచకం సృష్టించాయి. ఆదివారం రాత్రి జనసేన పార్టీ 12వ వార్డు అధ్యక్షుడు కిషోర్ ఇంటిపై గంజాయి సేవించిన వైసిపి రౌడీ మూకలు దాడులకు తెగబడ్డాయి. స్థానిక వైసీపీ నాయకుడు కొడుకు దాదాపు 20 మందితో గంజాయి మత్తులో ఉన్న యువకులతో కలిసి కిషోర్ ఇంట్లోకి దూరి ఇంట్లో ఆడవాళ్ళను దూషిస్తూ మీరు జనసేన పార్టీ కి ప్రచారం ఎలా చేస్తారో చూస్తాం అని బెదిరిస్తూ ఇంటి బయట గేట్ ను పగలగొట్టి హల్చల్ చేశారు. సమాచారం అందుకున్న జనసేన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఘటన స్థలానికి చేరుకున్న లోపు గంజాయి బ్యాచ్ పరారయ్యారు. ఈ సంఘటనపై స్పందించిన ఆరణి దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈలోగా సమాచారం అందుకున్న ఈస్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఫిర్యాదు చేస్తే దాడికి పాల్పడిన వారిని అదుపులో తీసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి జనసేన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు.

# స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించండి...

- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు విజ్ఞప్తి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** స్థానిక ప్రజలకు శ్రీవారి దర్శనం కల్పించాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. నవీన్ కుమార్ రెడ్డి బిజెపిలో చేరిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ సుబ్రహ్మణ్యం యాదవ్, కిషోర్ పెనుబాల చంద్రశేఖర్, పార్థసారథి కలిసి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నవీన్ కుమార్ రెడ్డి బిజెపి పార్టీలో చేరడం తిరుపతి రాజకీయాలలో పెను మార్పులు చేసుకోబోతున్నాయన్నారు. మొదటినుంచి రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం ప్రజా సమస్యల మీద నిరంతరం గళం విప్పే నవీన్ బిజెపిలో చేరడం కూటమికి ఎంతో బలాన్ని ఇచ్చిందన్నారు. నవీన్ మాట్లాడుతూ తిరుపతి ప్రజలు ఎంతో సౌమ్యులని ప్రతి ఒక్కరు తిరుపతి పవిత్రతను ప్రశాంతతను కోరుకుంటారన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుపతి స్థానిక ప్రజలకు తిరుమల శ్రీవారి దర్శనాన్ని ప్రతినెల ఒక రోజు ఆధార్ కార్డు ఆధారంగా కేటాయించాలన్నారు.

తిరుపతి పవిత్రతలో భాగంగా భూ కబ్జాలను రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణిచివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాను కాంట్రాక్టర్ గా 30 సంవత్సరాల క్రితం నుంచి తిరుపతితో స్థానిక ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతున్నానని తిరుపతి పవిత్రతను కాపాడేందుకు శ్రీవారికి సేవ చేసేందుకు నిస్వార్థంగా నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివతేజ, దినేష్ రవి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.



# బాబు, పవన్ పర్యటనను విజయవంతం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనను విజయవంతం చేయాలని కూటమి ముఖ్య నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తనయుడు మదన్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన నియోజకవర్గ పరిశీలకులు ఎం రత్నం, చిట్టిబాబు, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, మబ్బు దేవ నారాయణ రెడ్డి, పులిగురు మురళీకృష్ణారెడ్డి, పుష్పవతి యాదవ్, మునిశేఖర్ రాయల్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోన్నగంట భాస్కర్, టిడిపి నగర పార్టీ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారయణ, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, అన్నా అనిత, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## హస్తం గుర్తుకు ఓటెయ్యండి

### ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

**- డాక్టర్ రాజేష్ నాయుడు**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వెలవేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం అభ్యర్థి పోతు గుంట రాజేష్ నాయుడు ప్రచారం నిర్వహించారు. ప్రచారం తో పాటు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు. యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగిన మారా రాఘవేంద్ర రిపోర్ట్స్ పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాడవలసిన మందులు చెప్పి మందులు కోసం డాక్టర్ పోతుకుంట రాజేష్ నాయుడు ఇంటికి పంపించమని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షులుగా ప్రశాంత్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఫోరం ఫర్ ఆర్.టి.ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎన్ఆర్ ప్రశాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆదేశాలతో ఏపి రాష్ట్ర కార్యదర్శి అజయ్ ప్రసన్న కుమార్ ప్రశాంత్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నీతి నిజా యితీగా న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలని ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ శ్రేణులను కలుపుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడాలని, అవినీతిని అరికట్టేందుకు ఆర్టీఐ ద్వారా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ తనకు అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు పత్తిపాటి చంద్రమోహన్, రాష్ట్ర కార్యదర్శి అజయ్ ప్రసన్నకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా దోన్నే బిర్యానీ హౌస్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక కపిల్ తీర్థం రోడ్డులోని మున్సిపల్ పార్టీ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన దోన్నే బిర్యానీ హౌస్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నటుడు శివాజీ హాజరై షేక్ పెట్ దోన్నే బిర్యానీ హౌస్ ను రిబ్బన్ కట్ చేసి ఆరంభించారు. ఇటీవల కాలంలో బాగా పేరు గాంచిన దోన్నే బిర్యానీ ని తిరుపతి ప్రజలకు అందించడం శు భ పరిణామం అని నటుడు శివాజీ తెలిపారు. దోన్నే బిర్యానీ హౌస్ తో తిరుపతి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రజలందరూ దోన్నె బిర్యాని ఆరగించి ఆశీర్వదించాలని కోరారు. నిర్వాహకులు కాసరం రితిన్ సాయి, కళ్యాణ్, కావ్యలు మాట్లాడుతూ ప్రముఖ చిక్ పెట్ దొన్నె బిరియాణి రుచులను నగర వాసులకు సరసమైన ధరలతో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో మజీ ఎమ్మెల్యే మోహన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి పాల్గొని నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవ్ నిర్వాహకులు ప్రవీణ్, చంద్రగిరి జనసేనా నాయకులు తపసి మురళీ రెడ్డి, ఆహ్వానితులు కాసరం హరీష్ పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ధన్యవాదాలు

**- బి.శివ శంకర్**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణం లోని మదనపల్లి రోడ్‌లో ఉన్న ఓ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశాన్ని పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పలమనేరు అభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. నేను పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్ళినప్పుడు అక్కడ అమర్ అన్న నన్ను కలవడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ కూడా కలవడం జరిగింది. నాకు సంతోషం కలిగింది. గత పది సంవత్సరాలుగావైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చూశారు. త్రాగునీటి కోసం గ్రామాల్లోని మహిళలు కొట్లాడుకుంటున్నార న్నారు. కౌండిన్య నదిలో ఉన్న ఇసుకను తరలించేశా రన్నారు. అదేవిధంగా పాడి రైతులు ఆవులను అమ్ముకుంటున్నారన్నారు. వాటికి మేత వేయలేక అర్థ కడుపు కసువు వేస్తున్నారన్నారు. అనంతరం సిల్క్ రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రతి పల్లెలోనూ పట్టణంలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని అనుకుంటున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేఅది నరేంద్ర మోడీ ఖాతాలోకి చేరుతుందన్నారు.అందువలన మైనార్టీలు క్రిస్టియన్లుబలిజలు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవలసినఅవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్ల కోసం నగదుపంచుతారు. అలాంటి వారికిఓటు వేయకుండాకాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిఅభివృద్ధి సాధించుకుందా మన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారే అందరూ తాను కలిసినంత మాత్రానపార్టీని కలిసి పోతామనడం ఆశయాస్పదమన్నారు. తాను ప్రజలకు సేవ చేయడానికి వచ్చానే తప్ప ఒక్క రూపాయి కూడాతీసు కోనన్నారు. రెండు ప్రభుత్వాలు అభివృద్ధి ఏమిటోచూశారు కదాతాను గెలిచిన వెంటనే అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, దొరస్వామి, భాస్కర్ రెడ్డి, మణి, పై రోజ్, సుధాకర్, సిపిఐ నాయకుడు సుబ్రహ్మణ్యం,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

